
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
సోమవారం
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
రంగారెడ్డి। 25, నవంబర్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 6 సంచిక: 176, పేజీలు: 12, వెల: రూ.5/-

## నేడు సారథి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టనున్న వెన్నెల

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24:** సోమవారం నాడు రాష్ట్ర సాంసంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా డాక్టర్ జీ. వీ వెన్నెల పదవి బాధ్యతలను చేపట్టనున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ ,సాంస్కృతిక మరియు పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణా రావు సమక్షంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా పదవి భాద్యతలు స్వీకరి స్తున్న వెన్నెలకు రాష్ట్ర సారధి కళాకారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గదర్ అభిమానులు వెన్నెలకు అభినందనలు తెలిపారు. ఈ పదవి బాధ్య తల స్వకరణ కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక సారథి భవనం, చిత్రమై ఆర్ట్ గ్యాలరి, దాస్పళ్ళ హెూటల్ వెనుక, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆసుపత్రి అంటే భయం కాదు.. భరోసా

- ఫ్యామిలీ కార్డుతో 'మెడికోవర్' ఆ భరోసా ఇస్తుండటం గొప్ప విషయం
- నాకు పునర్జన్మ ఇచ్చింది ఈ డాక్టరే
- కంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- "మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు"ను ప్రారంభించిన కేంద్ర మంత్రి




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 24:** 12 ఏళ్ల క్రితం నాకు హార్ట్ ఎటాక్ వచ్చి కుప్పకూలితే కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ ఆసుపత్రి డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు. కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రోణం పోశారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారు.అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఆదివారం రోజున సాయంత్రం హైదరాబాద్ లోని సైబర్ గేట్ వద్దనున్న మెడికోవర్ ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి ఆసుపత్రి యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, హరిక్రిష్ణ, బుల్లితెర హీరో శ్రీరాం హాజరయ్యారు. బండి సంజయ్ మాట్లాడుతూ యూరప్ లో పాపులర్ ఆసుపత్రి మెడికోవర్. నాకు మెడికోవర్ ఆసుపత్రి డాక్టర్ శరత్ రెడ్డితో సన్నిహిత సంబంధముంది. నేను ఆయన పేషెంట్ నే. ఈరోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణం. 2012లో కరీంనగర్ లో ర్యాలీ చేస్తుంటే హార్ట్ స్ట్రోక్ వచ్చింది. ఆసుపత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం, ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ సౌమ్య డాక్టర్ శరత్ కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు. ఇది నాకు పునర్జన్మ. దీనికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహుయే. మెడికోవర్ ఆసుపత్రి వైద్యుల సేవల భేష్. భారత్ లోని 16 నగరాల్లో 23 ఆసుపత్రులున్నయ్. 1200 మంది డాక్టర్లు, 13 వేల మంది ఉద్యోగులున్న ఈ ఆసుపత్రిలో కోటి మందికిపైగా రోగులకు ఇప్పటి వరకు వైద్య సేవలందించడం గొప్ప విషయం.
దురదృష్టమేందంటే చాలా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నరు. ఎందుకంటే ఆసుపత్రి బిల్లులు భరించలేనంతగా ఉన్నాయి. మిగతా..2లో



# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది...

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు నవంబర్ 24:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవు తున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికా రులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్త కూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ రాధిక గుప్త ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

- టార్గెట్‌ను మించి సభ్యత్వాన్ని పూర్తి
- కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బండి సంజయ్



# సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 24:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచింది. పార్టీ నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల 67 వేల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని లక్ష్యం విధించగా, నేటి వరకు దాదాపు 30 లక్షల సభ్యత్వం నమోదు చేశారు. అనుకున్న లక్ష్యంలో 75 శాతానికి చేరుకోవడం గమనార్హం. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచింది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేయడం విశేషం. సభ్యత్వ నమోదులో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అట్టడుగున ఉన్నాయి. ఆయా జిల్లాల్లో 20 వేలలోపే సభ్యత్వం నమోదైంది.

అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 61 వేల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యం విధించగా, 70 వేలకుపైగా సభ్యులను నమోదు చేయించడం విశేషం. పార్లమెంట్ నియోజకవర్గం వారీగా పరిశీలిస్తే...ఇచ్చిన టార్గెట్ ను అధిగమించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో కరీంనగర్ అగ్రభాగాన మిగతా..2లో



# జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన భట్టి విక్రమార్క

- ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్‌ను కలిసిన భట్టి విక్రమార్క, సోరెన్‌లు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24:** జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఇండియా కూటమి ఎమ్మెల్యే లతో గవర్నర్ సంతోష్ గంగ్వార్ ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అని తెలియజేసిన అనంతరం సీఎం అభ్యర్థి సోరెన్‌తో కలిసి వస్తున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , ఇతర నేతలు



# మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనం

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**వెలుతురు, వనస్థలిపురం, నవంబర్ 24:** సహారా మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెరిక కుల కార్తీక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనకార్యక్రమం ఆదివారం సందడిగా జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఇంకా వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరయ్య, పెరిక కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పెరిక కులస్తుల కార్తీకమాస వనభోజన ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తంచేశారు,ఈ సమావేశాలు కుల ఐక్యతకుఎంతగానోఉపయోగపడతాయని మంత్రి ప్రభాకర్ అన్నారు.ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే చేబడుతుందని ,సర్వేలో పెరిక కుల బంధువులు అందరూ పాల్గొనాలని తద్వారా వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు,

తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారిందని, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం విజయవంతం గా జరుగుతుందని మంత్రి ప్రభాకర్ అన్నారు. ఎన్యుమరేటర్స్ రాకపోతే పిలిపించుకొని సర్వే నిర్వహించుకోవాలని మిగతా..2లో

# టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్

- రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తో రైతులకు అధిక లాభం
- ఆర్థిక వనరులు సమకూరుస్తూ ఒక్కో హామీ అమలు చేస్తున్నాం
- ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో రిజర్వా యర్ నిర్మించే స్థలాన్ని పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ 24:** టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలో పత్తిపాక గ్రామంలో నిర్మించు ప్రతిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా పెద్దపెల్లి జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని ఆలోచనతో ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూ సేకరణ ప్రతిపాదనలు , ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2 లక్షల 40 వేల ఎకరాల స్థిరీకరణతో పాటు నూతనంగా 10 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని మంత్రి అన్నారు. గతంలో కూడా జిల్లాకు ఆయకట్టు అందించే ఎస్ ఆర్ ఎస్ పి, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మాలేరు డాం ప్రాజెక్టులను తమ హయాంలోని నిర్మించామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగుల వేస్తుందని, రైతులతో సంప్రదింపులు జరుగుతూ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీ అమలు మిగతా..2లో

# అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24:** డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆదివారం జూమ్ మీటింగ్ ద్వారా రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జీఎంసీ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ (ప్లానింగ్), ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎడ్యుకేషన్) లతో ఇంటి ఇంటి సర్వే ప్రగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సర్వే ప్రక్రియ, సమస్యలు, ప్రగతిపై భట్టి విక్రమార్క చర్చించారు, సర్వే వేగవంతం మరియు ఇతర తదుపరి చర్యలకు ఆదేశాలు జారీచేశారు.



## హైదరాబాద్‌లో రచన పోటీలకు హాజరైన టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 24:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల కోసం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన ఎస్సే రచన పోటీలు ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా టీపీసీసీ అధ్యక్షులు మ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేయడం జరిగింది. రామగుండం మ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అదేశానుసారం పొన్నం అశోక్ గౌడ్, ఆహ్వానం మేరకు టీపీపీసీ లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి, హాజరై మహేష్ కుమార్ గౌడ్, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరింగింది.
వరలక్ష్మి పొన్నం అశోక్ గౌడ్ సమక్షంలో మహేష్ కుమార్ గౌడ్ కి పూల బోకె అందించి శాలువాతో సన్మానించి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం యువతను ప్రోత్సహించడం, చాలా సంతోషకరమని వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ కో-ఆర్డినేటర్స్ కమలాకర్,ముమిన్ రోషన్ జమీల్,ప్రమీలా ప్రశాంత్, మరియు తెలంగాణ లోని అన్ని జిల్లాలా న్యాయవాదులు అధికార ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన గోదావరిఖని వన్ టౌన్ పోలీస్

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ -24:**
గోదావరిఖనిలో జల్సా లకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న నేరస్తుడు వెంకటేష్, గోదారిఖని ఏరియాలో అవసరం ఉన్నవారికి కారు నడుపుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సా లు చేస్తూ త్రాగుడుకు అలవాటు పడి డబ్బుల కోసం ఇతరుల దగ్గర అప్పులు చేస్తూ ఉంటాడు.. అట్టి అప్పులు తీర్చడం కోసం దొంగతనాలు చేస్తూ ఉంటాడు. కారు నడుపుతున్న సందర్భంలో మధ్యాహ్నం వేళల్లో తాళం వేసి విన్న ఇండ్లను గమనిస్తూ.... రాత్రి సమయాల్లో అట్టి తాళం వేసిన ఇంట్లో కి చొరబడి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, పైసలు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లి అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉంటాడు.




ద్వారకా నగర్ కు చెందిన చిలకలపల్లి రమేష్, సింగరేణి ఉద్యోగి తన ఇంటికి తాళం వేసి పెళ్లికి పోయిన సందర్భంలో ఐత వెంకటేష్ అనే దొంగ ఇంట్లోకి చొరబడి బీరువాలు పగలగొట్టి అందులో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, ఎత్తుకెళ్లి తాకట్టు పెట్టి, వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉండగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వెంకటేష్ దొంగతనం చేసినట్టుగా నిర్ధారణ చేసుకొని పట్టుకోవడం జరిగింది. వెంకటేష్ దగ్గర నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలను వెండి ఆభరణాలను రికవరీ చేసిన జైలుకు పంపడం జరిగింది. అ ఆభరణాలను కోర్టు ద్వారా బాధితుడికి అందజేయడం జరుగుతుంది. ఈ కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై భూమేష్, కానిస్టేబుల్ క్రైమ్ టీమ్ శ్రీనివాస్, వెంకటేష్‌లను అభినందించడం జరిగింది.

## డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభను విజయవంతం చేద్దాం..

**దళితులను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న నాయకులకు బుద్ధి చెబుదాం**

**మాల మహానాడు నాయకుల పిలుపు...**

**గోదావరిఖని, వెలుతురు,నవంబర్ 24:** డిసెంబర్1న మాలల సింహగర్జన సభను విజయవంతం చేద్దాం దళితులను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న నాయకులకు బుద్ధి చెబుదామని మాల మహానాడు నాయకులు దావు రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోఆదివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దళితులను ఐక్యం చేస్తూ మహా ఉద్యమాలను నడిపిన సందర్భాలు ఉన్నవని కానీ కొందరు వారి స్వార్ధ రాజకీయాల కోసం ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల,మాదిగల




మధ్యతగాదాలు సృష్టిస్తూ ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వారి ప్రయత్నాలను తిప్పికొడుతూ డిసెంబర్1న సింహగర్జన సభలో మాల కులస్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. సింహగర్జన భాద్యతలు తీసుకునేవారు 50 డివిజన్లనుండి గోదావరిఖని మాల మహానాడు కార్యాలయంలో పేరు నమోదుచేసుకోవాలని సూచిం చారు. రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్ల నుండి అధిక మొత్తంలో మాలలను సింహగర్జనకు తరలించాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో మాల మహానాడు నాయకులు,దేవవెంకటేశం, పిట్టలవెంకటి, నంది. నగేష్, కొండకుమార్, ోగాలవెంకటి,నూకల.మొండయ్య,నంది నరేష్, జూంజిపెల్లి లక్ష్మినారాయణ, మ్రి.ఐలయ్య, పాల్గొన్నారు..

## ప్రభుత్వం నర్సింగ్ కాలేజీ, ఏర్పాటుకు ఉత్తర్వులు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు...

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 24:** రాష్ట్ర ప్రభుత్వం రామగుండం నియోజకవర్గానికి రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, నర్సింగ్ కాలేజ్, మరియుఇంటీగ్రేటెడ్ స్కూల్ మంజూరుకై కృషి చేసిన,



సందర్భంగా, ఆదివారం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రివర్యులు,దామోదర రాజనార్సింహా, దుద్దిల్లాశ్రీధర్ బాబు, రామగుండం శాసన సభ్యులురాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, చిత్రపటానికి పాలాభిషేకం,చేశారు, ఈ కార్యక్రమంలో రామగుండంకార్పొరేషన్,అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు, తిప్పారపు శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించిన, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీలకి అనుబంధ పార్టీగా కాంగ్రెస్

**- తెలంగాణ బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి జోస్యం**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 24:**
భారత దేశ ఆర్థిక రాజధాని నగరం ఉన్న మహారాష్ట్ర లో భారతీయ జనతా పార్టీ కూటమి అఖండ విజయం కార్యకర్తల్లో సంతోషం ఉత్తేజం ఇచ్చాయి అని బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి అన్నారు.

100 పైగా సీట్లు పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 సీట్లు సాధించడం, అది కూడా అతి తక్కువ మార్జిన్ తో గట్టెక్కడం ద్వారా ప్రజలు కాంగ్రెస్ పార్టీ యొక్క వినాశకర విధానాలని తిరస్కరించారు అని అన్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మహారాష్ట్ర లో ప్రచారం చేసిన ఒక్క నియోజికవర్గంలో కూడా ఆ పార్టీ విజయం సాధించలేదు సరి కదా, డిపాజిట్స్ కూడా పోయాయి అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో తాము సంక్షేమ పథకాలు జనానికి నచ్చాయి అని,వారి ఆమోదం లభించడానికి మహారాష్ట్ర ఎన్నికలు ఉపయోగపడతాయి అని ఇక్కడి నాయకులు అన్నారు అని,వాళ్లంతా ఇపుడు ఇదే మాటకి కట్టుబడి, తెలంగాణ ప్రజలకి తాము మహారాష్ట్ర లో ఏం సాధించారో తెలియజేయాలి అని ఛాలెంజ్ చేస్తున్న అన్నారు

సంక్షేమం,అభివృద్ధి,డబల్ ఇంజిన్ సర్కార్,ఎక్ హై తో సేఫ్ హై అనే నినాదాలతో వెళ్లిన భారతీయ జనతా పార్టీ ని ప్రజలు అపూర్వంగా ఆదరించి 133 స్థానాలు ఇచ్చారు అని ఈ విజయనికి కృషి చేసిన ప్రభారీలకి, కార్యకర్తలకి, నాయకులకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు మోదీ, అమిత్ షా, అరుణమ్మ, కిషన్ రెడ్డి, బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నాయకుత్వంలో తెలంగాణలో కూడా ఇవే విధానాలతో ముందుకు వెళ్లి,తెలంగాణలో బీజేపీని





అప్రతిహత విజయాన్ని సాధించేలా తామందరం కృషి చేస్తాం అని ప్రకటించారు

జార?ండ్‌లో కూడా కాంగ్రెస్ చేసింది ఏం లేదని, ఇంతకుముందు ఉన్న 16 సీట్లు మాత్రమే మిగిలాయి అని చెప్పారు.అక్కడ ఏదో చక్రం తిప్పేద్దాం అని తెలంగాణ ప్రజల సొమ్ముతో ప్రత్యేక విమానాల్లో జార?ండ్ వెళ్లిన కాంగ్రెస్ నాయకులు నిరాశతో తిరిగి వచ్చారు అని,ఇప్పుడు ప్రజల డబ్బుతో తిరిగిన తిరుగుళ్లకి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకి అనుబంధ సంస్థగా కొనసాగడం ఖాయం అని ఆయన చెప్పారు.

## దండు మైలారం శివాలయం అనువంశిక ధర్మకర్త శ్రీ రావినూతుల వంశీధర్ ఆధ్వర్యంలో కార్తీక సమారాధన

**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 24:**
ఆదివారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాచకొండ మైలారం (దండుమైలారం) మా స్వగ్రామంలో శివాలయంలో కార్తీకమాసం విశిష్ఠతను పురస్కరించుకుని 2-11-2024 నుండి కార్తీకాలు ప్రారంభించుకోవడం జరిగినది. అంగరంగ వైభవంగా కార్తీక సేవా శివాలయం అనువంశిక ధర్మకర్త శ్రీ రావినూతుల వంశీధర్ గారి





ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం 21వ రోజు పూర్తి చేసుకోవడం జరిగింది ఈ అర్థ మండలి కార్తీకాలు 23-11-2024 వరకు నిర్వహించుకుంటున్న సందర్భంగా దేవాలయంలో కార్తీక అర్థమండల ముగింపు ఉత్సవం 23-11-2024 సా? అఖండ భజన కార్యక్రమం ప్రారంభమై 24-11-2024 ఉదయం అభిషేకం, అలంకరణ, అర్చన తదుపరి హారతి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వచించడం జరిగింది. 21 రోజు అర్థ మండలి పాటు ప్రతి రోజు ఒకరి ఇంట్లో భజన కార్యక్రమం ఏర్పాటు చేసి అక్కడి నుంచి దేవాలయానికి వెళ్లి తిరిగి మళ్లీ వారి ఇంటికి రావడం జరుగుతుంది మరుసటి రోజు వేరొకరి ఇంట్లో కార్తీకం చేయడం జరుగుతుంది ఇలా ప్రతిరోజు ఒకరి ఇంట్లో భజనలు చేస్తూ గ్రామమంతా తిరుగుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని భజిస్తూ కార్తీక సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న భజన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము “ఓం నమశ్శివాయ” కార్యక్రమానికి హాజరైన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం, ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంగిని మఠం కట్టప్ప. సీలోజి సత్తయ్య చారి, గుత్తికొండ శ్రీనివాసరావు, కోట్ల రణధీర్ రెడ్డి, ఈదులకంటి బాలరాజు గౌడ్, నరుకూరి చంద్రయ్య, మైన్ భద్రప్ప, వేణు చారి, శివప్ప, జంగం వెంకట్ రెడ్డి, కళ్ళు ప్రవీణ్ రెడ్డి, మహేందర్ గౌడ్, జంగం రాఘవేందర్ రెడ్డి, ఈదులకంటి సాయి కుమార్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, బ్రహ్మచారి, రాజేష్ రావు, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఆసుపత్రి అంటే భయం కాదు.. భరోసా

**మొదటిపేజీ తరువాయి..**
తొలుత ఆసుపత్రిలో చేరినప్పుడు ట్రీట్ మెంట్ కు ఎంత ఖర్చుయితదని చెబుతారో... డిశ్చార్జ్ అయ్యే నాటికి అంతకు ఐదారు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఈరోజు కూడా నా దగ్గరకు నాకు తెలిసిన వ్యక్తి వచ్చి



ఫలానా ఆసుపత్రిలో మా అమ్మను చేర్పించాను. తొలుత రూ.3 లక్షల ఖర్చయతదని చెప్పి... ఇప్పుడు 16 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. నెల జీతంపై బతికే నేను అంత కట్టలేను. మా అమ్మను డిశ్చార్జ్ చేయించండి. చనిపోయినా ఫరవాలేదని ఏడుస్తూ చెప్పాడు...

ఆసుపత్రులంటే భయపడే పరిస్థితి ఉన్న ఈరోజుల్లో భయం వద్దు... ఆసుపత్రి అంటే భరోసా కల్పించేలా ‘మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు’ను మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రవేశపెట్టడం గొప్ప విషయం. ఈ కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులందరికీ 15 నుండి 50 శాతం వరకు ఆసుపత్రి బిల్లులో డిస్కౌంట్ ఇస్తుండటం శుభపరిణామం. ఆసుపత్రికి భారమైనప్పటికీ రోగులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.

**ఆసుపత్రి సీఎండీ, డైరెక్టర్ డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ...**

సామాన్య కుటుంబం నుండి వచ్చిన బండి సంజయ్ కష్టపడి పైకొచ్చిన నాయకుడు. మాస్ లీడర్. అన్నింటికంటే గొప్ప మానవతావాది. మా ఆసుపత్రిలో చాలా మంది పేషెంట్లకు తనే మొత్తం బిల్లు చెల్లించి వైద్యం చేయించారు. ఎంతో మందికి సాయం చేసే వ్యక్తి. తన దగ్గరకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఏదో రకంగా సాయపడాలనే తపన కలిగిన వ్యక్తి బండి సంజయ్. ఆయన చేతుల మీదుగా ‘మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు’ను ప్రారంభించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది.

## టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్

**మొదటిపేజీ తరువాయి..**
చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా మన రైతు సోదరులు అత్యధికంగా వరి సాగు జరిగే ఉత్పత్తి సాధించారని, వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని, తమ ప్రజా ప్రభుత్వం రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం ధాన్యం వడ్లకు బోనస్ రైతులకు అందుతుందని, ఈ కార్యక్రమం వల్ల రైతులు చాలా సంతోషంతో ఉన్నారని మంత్రి తెలిపారు. ఆర్థిక వనరులను సమకూరుస్తూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని అన్నారు. మన జిల్లా నుంచి గోదావరి జిల్లాలో తరలిస్తూ ఇక్కడ ఆయకట్టు పెంచడంలో గత ప్రభుత్వాలు ఘోర వైఫల్యం పొందాయని, మన దగ్గర బ్యారేజీలు నిర్మించినా ఎటువంటి అదనపు ఆయకట్టు రాలేదని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోనే శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్రభుత్వంతో మాట్లాడి యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను మంజూరు చేయించారని, తన శాసనసభ పరిధిలోని ఆరోగ్యం, పాఠశాలలు రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

**తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి**

**మెదక్ వెలుతురు నవంబర్ 24:**
మెదక్ లో తపస్ మహిళా విభాగం విలేకరులతో మాట్లాడుతూ జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం చెప్పిన , మంత్రివర్గ ఉప సంఘం ఆమోదించిన తర్వాత కూడా జాప్యం జరుగుతుందని,వారికి వెంటనే న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మహిళా నాయకులు మాధవి, రేఖ, విజయ,సుమతి, ఝాన్సీ, సంగీత, సంధ్య, వసంత,ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**రామచంద్రాపురం వెలుతురు నవంబర్ 24:** రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో సుజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ



అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.



**నల్లగొండ వెలుతురు నవంబర్ 24:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్వామి ఉరుమడ్ల



## మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక వనభోజనాల ఆత్మీయ సమ్మేళనం

**మొదటిపేజీ తరువాయి..**
సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా వీరయ్య ను నియమించుకున్నందుకు సంతోషం గా ఉందన్నారు,ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొని 50 కోట్లు కేటాయించుకున్న మని ప్రభాకర్ తెలిపారు ,యువత ఉపాధి అవకాశాలుమెరుగుపరుచుకోవడానికి ఇది ఉపయోగపడుతుంద పెరిక కార్పొరేషన్ ఉపయోగ పడుతుందన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో కుల భవనాలు వచ్చే సంవత్సరం నిర్మించుకుందామన్నారు,. కుల గణన పూర్తి చేసుకొని మనమెంతో మనమంతా పెరిక కుల ఆర్థికంగా ,సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు,విద్య కు ప్రాధాన్యత ఇవ్వండి రేపటి భవిష్యత్ కి పునాది వేయండంటూ మంత్రి ప్రభాకర్ పెరికలకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో పెరిక సంఘం నాయకులు.ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు.

## సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

మొదటిపేజీ తరువాయి..
నిలిచింది. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేశారు. కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వాన్ని నమోదు చేయడం గమనార్హం. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున జిల్లా పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం రోజున ఉదయం పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బండి సంజయ్ క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అట్లాగే అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్, పార్లమెంట్ వారీగా చూస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సైతం నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయడం హర్షణీయమన్నారు. “కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. వాళ్ల క్రుషి ఫలితంగానే సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ గా నిలిచాం. నా తరపున పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్యకర్తలందరికీ అభినందనలు” అని పేర్కొన్నారు.

# నవంబర్ 26న తిమ్మాపూర్ మండల అఖిల పక్షాల సమావేశం


**- తప్పకుండా హాజరుకావాలని విన్నపం.**



తిమ్మాపూర్ వెలుతురు నవంబర్ 24:
ఈనెల 26 న తిమ్మాపూర్ మండలం లోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు. తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని తాపాల నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్ధిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు నవంబర్ 26 న తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనం లో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,తాజా మాజీ ప్రతినిధులు,ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్,బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,సీపీఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ,బిఆర్ఎస్ బోయిని తిరుపతి,నాయకులు సంగుపట్ల మల్లేశం,బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమాద్,ఉప్పులేటి రాజు,మాతంగి రాజయ్య, అలవాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుజూరాబాద్‌లో పర్యటించనున్న మంత్రి ప్రభాకర్

**- మంత్రి పొన్నంను కలిసిన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ సభ్యులు**



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24:
హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆదివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసిన హుస్నాబాద్ నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గం. పార్టీ నాయకులు, కాగా ఇటీవల ప్రకటించిన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతి రెడ్డి ,వైస్ చైర్మన్ గా బంక చందులో ఎన్నికయ్యారు, వీరితో పాటుగా కార్యవర్గ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సన్మానించారు. అలాగే సోమవారం

హుజురాబాద్ నియోజకవర్గం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ గార్లతో కలిసి హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనున్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు

నాయిని రాజేందర్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ గార్లతో కలిసి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి ప్రభాకర్ పాల్గొంటారు.

# బిఆర్ఎస్ హయాంలోనే రైతులకు సంకెళ్లు, లాఠీల గాయాలు

**కేసీఆర్‌ను మించిన నియంత ఉన్నడా?**

**నిర్వాసితులను ఉరికించి తలలు పగులగొట్టింది మరిచిపోలే**

**రైతుల నుంచే కమిషన్ తీసుకున్నోడు రైతు పక్షపాతా?**

**నేరెళ్ల దళితులను హింసించిన నీవా మాట్లాడేది?**

**కెటిఆర్ పై రాచాల యుగంధర్ గౌడ్ ఫైర్**



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 24:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియంత అంటూ విమర్శిస్తున్న కేటీఆర్ కు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన నిర్బంధం గుర్తుకు లేదా అని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మించిన నియంత ఉన్నాడా అని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రైతుల కోసం పోరాటాలు చేస్తున్నాడని కేటీఆర్ మాట్లాడుతున్నారని రైతుల నుంచే కమిషన్ తీసుకున్నోడు రైతు పక్షపాతి ఎలా అవుతాడని ప్రశ్నించారు.

షాబాద్ ఏరియాలో భూముల రిజిస్ట్రేషన్లు కావాలంటే పట్నం పన్ను కట్టాల్సిందేనని, టాటా కంపెనీ కూడా పట్నం పన్ను కట్టలేకే కలకత్తాకు వెళ్లిన మాట వాస్తవం కాదా అని సూటిగా ప్రశ్నించారు.

సీతారామపురం హయతాబాద్ అసైన్డ్ భూముల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని, ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ప్రభుత్వం ఎకరానికి 21లక్షలు భూపరిహారం ఇస్తే అందులో సగం రూపాయలు పట్నం పన్ను కింద దండుకున్న నీచమైన చరిత్ర నరేందర్ రెడ్డిదని, షాబాద్ ఫాంహౌస్ లో అధికారులను బెదిరించి భూములను రిజిస్ట్రేషన్ చేయించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా వెనకబడిన కొడంగల్‌లో పరిశ్రమలు వస్తే ఓర్చుకోవట్లేదని, సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల అభివృద్ధి చేసుకున్నప్పుడు మా నాయకుడు ఏమనలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే ప్రయత్నం చేస్తుంటే ఎందుకింత కడుపుమంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు

ధరణి పేరుతో దోపిడీ చేసి అధికారులను బలి చేసింది మీరు కాదా? మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్వాసితులను పరిగెత్తించి కొట్టించింది మర్చిపోయారా కెటిఆర్ అని సూటిగా ప్రశ్నించారు.

నేరెళ్ళల్లో మీ అక్రమ ఇసుక దందాను అడ్డుకున్న దళితులను పనికిరాకుండా కొట్టించింది తెలంగాణ సమాజం ఇంకా మర్చిపోలేదన్నారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం తీసుకువస్తే... దాన్ని తుంగలో తొక్కి జివో 123 తీసుకువచ్చి, దాన్ని అడ్డం పెట్టుకొని గద్దల్లా పీక్కుతిన్న మీరు రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతులను, వ్యాపారులను, పారిశ్రామికవేత్తలను బెదిరించిన నీచమైన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని, ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని... లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని రాచాల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి సలహాదారుడు బడేసాబ్, నాయకులు గాలిగల్ల సాయిబాబా, జెర్రిపోతుల నగేష్, పూల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

**- జాజుల లింగంగౌడ్**



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 24: నేటి నుంచి ప్రారంభమై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు చేస్తున్నటు వంటి న్యాయమైన డిమాండ్లను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మెజారిటీగా ఉన్నటువంటి బీసీల మనోభావాలను గౌరవించాలని, బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీ లకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని లింగం గౌడ్ కోరారు.

# బిజెపి పార్టీలో చేరిన వివిధ పార్టీల నేతలు, యువకులు

**- పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఈటల రాజేందర్**

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24:
మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మేడ్చల్ మున్సిపాలిటీలో వివిధ పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి. ఈటల రాజేందర్ నివాసంలో మున్సిపల్ అధ్యక్షులుకొండం ఆంజనేయులు ఆధ్వర్యములో జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి సమక్షములో ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదగా బీజేపీ కండువా కప్పుకొన్న యువ కులు. మేడ్చల్ మున్సిపల్ లో వివిధ పార్టీల నుండి వచ్చిన నాయకులు ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాకట బాబు రాజు, జిల్లా నాయకులు చంద్ర శేఖర్ గౌడ్, అనగల లక్ష్మణ్,ఇతర పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ గౌడ్, శ్రీరాములు చారి, మక్థం మల్లికార్జున్, మల్లెల వినోద్,పి. శ్రీహరి, ఏ రాము, జల్ది అభిషేక్ ,బాలా సాయిలు,సి చ్ కృష్ణ కుర్మా,శివరాజ్ ,కుమార్, కమల్,మధురి మాలిక్ తదితరులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ , లవంగ శ్రీకాంత్,ఓబీసీ నాయకులు సి చ్ ఈశ్వర్ కుర్మా,బీజేపీ నాయకులు బాల కృష్ణ,బాబు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి

**దళితుల్ని విభజించి పాలించడం మానుకోవాలి**

**మెదక్ జిల్లాకు చేరుకున్న మాలాల మహా పాదయాత్ర**

**ఘనంగా స్వాగతం పలికిన నాయకులు**

తూప్రాన్, వెలుతురు నవంబర్, 24.
రాజ్యాంగ విరుద్ధంగా ఎస్ సి, ఎస్ టి వర్గీకరణ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని మాల మహనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనిగిరి రవికుమార్, సామల అశోక్ కుమార్ లు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నాయకత్వంలో మెదక్ జిల్లాకు చేరుకున్న మాలల మహా పాదయాత్ర ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల్ని విభజించి పాలించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 25న భద్రాచలం నుండి ప్రారంభమైన మాలల మహా పాదయాత్ర 38 రోజుల పాటు వెయ్యి కిలోమీటర్లు, 16 జిల్లాలు, 35 నియోజక వర్గాలు



మీదుగా డిసెంబర్ 1 న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదారాబాద్ చేరుకొని అక్కడ మాలల మహా సంగ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్ర కులాల ఆధిపత్యం కోసం, రాజ్యాధికారం నుండి దూరం చేయాలని దుర్బుద్ధితో విభజించి పాలించాలనుకోవడం మూర?త్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తోపాటు అద్దంకి దయాకర్, భైరీ రమేష్, సిద్దంతుల కొండబాబు, బత్తుల లింగం, మన్నె బాబురావు, అశోధ భాస్కర్, ధార సత్యం, గోలి సైదులు, కనిగిరి రవి కుమార్, సామల అశోక్ కుమార్,
మామిడి వెంకటేష్,
ఏర్పుల రాంప్రసాద్,
దొంతి రాజు, ప్రవీణ్ కుమార్, మన్నే శ్రీనివాస్,
అనిల్ కుమార్, పసుల నర్సింగ్ రావు, మరాఠి రాజు, జోగారి యాదగిరి, అంబేద్కర్ సంగం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్య లింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్పుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్,దొంతి రాజేశ్వర్, పర్వ ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం, పర్వ పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్పుల రామ్ ప్రసాద్, ఎర్పుల బాల్ రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగ రాజు, ప్రసాద్, స్వామి లు పాల్గొన్నారు.

# నేతకాని కుల సమస్యలు పరిష్కరించాలి

**నేతకాని కులాన్ని"ఏ"కేటగిరీలో చెర్చాలి**

**నేతకాని కుల సమస్యల పరిష్కారానికి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ వినతి పత్రం అందజేత**

**నేతకాని కులం వారు ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులతో జీవనం**

ఏటూరునాగారం వెలుతురు నవంబరు24:
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామపంచాయతీ అంబేద్కర్ సెంటర్లో నేతకాని కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం దానికి గ్రామ కమిటీ అధ్యక్షులు సొదారి రమేష్ అధ్యక్షతన వహించగా మండల అధ్యక్షులు ఆకుదారి గంగాధర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ ముఖ్య కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కావేరి చిన్నికృష్ణ సంఘం ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకానిలు అట్టడుగు వర్గంలో జీవిస్తూ నిత్యం డొక్కాడని జీవితాలు గడుపుతూ ఈ ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులపై చీపురు కోపిరి తునికాకు ఇప్పపువ్వు సిల్లగింజలు ఇలా అనేకమైన అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తూ మరొకవైపు పోడు భూములు కొట్టుకొని అరకొర వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని నేతకాని ఏ కులానికి ఉప కులం కాదని మేము గోదావరికి ఇరువైపులా నీళ్లను ఆధారంగా చేసుకొని చిన్నపాటి వ్యవసాయం చేస్తూ మరో పక్క కూలి చేస్తూ జీవిస్తూ బ్రతుకులీడిస్తున్నామనీ ఆయన అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటిడిఏ పరిధిలో నేత కానిలు ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన తెలియజేయడం జరిగింది అదేవిధంగా నేతకాని కులం వారు పూర్వం నుండి తాతల ముత్తాతల తండ్రి ఇక్కడే పుట్టడం జరిగింది గిరిజనులతో పాటు మేము కూడా అదే పని చేసుకుంటూ ఇక్కడే పుట్టి పెరిగాముగా కనుక మాకు ఐటీడీఏ ఆఫీసు నుండి నేతకాని కులం వారికి ఐదు శాతం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు



కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు సంఘం రాష్ట్ర నాయకులు కావిరి అర్జున్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగొర్ల పోషయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలో నేతకాని కులానికి డైరెక్టర్ నామనేటి పదవులు అదేవిధంగా శ్రీసమ్మక్క సారక్క మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా ఆ అవిధంగా ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ నేతకాని కులమునకు ఇవ్వాలని నేతకాని సంఘ సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి సంస్థ నుండి నేతకాని కులం వారికి సబ్సిడీపైన రుణాలు ఇవ్వాలని ట్రైకార్ లోన్లు కూడా నేతకాని కులానికి ఐదు శాతం కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
సమావేశాన్ని ఉద్దేశించి సోదారి సమ్మయ్య మాజి సర్పంచ్ దొంగిరి మధుబాబు జిల్లా సంఘ నాయకులు మాట్లాడుతూ నేతకాని కులం ఏబిసిడి వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచినట్లయితే మా ప్రధానమైన డిమాండ్లు ఏబిసిడి నేతకాని కులాన్ని ఏ కేటగిరిలో చేర్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం నేతకాని కులం వారు సమస్యల సాధనకు ముందుకు రావాలలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దిగొండా నరసింహారావు మావూరి వెంకటయ్య రాష్ట్ర సంఘం మీడియా ఇన్చార్జి సునార్కని సంఘం నాయకులు సాంస్కృతిక సారధి జాడి మూగన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సంపత్ రాష్ట్ర నాయకులు గాందెర్ల వెంకటేశ్వర్లు కొండగొర్ల తిరుపతి జిల్లా సంఘం నాయకులు సొదారి రామయ్య జిల్లా సంఘం నాయకులు సొదారి మల్లయ్య జిల్లా నాయకులు సొదారి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గజ్జల శంకర్ జిల్లా నాయకులు కొండగొర్ల దుర్గారావు యూత్ మండల నాయకులు సొదారి సమ్మయ్య యూత్ మండల నాయకులు దుర్గం లక్ష్మయ్య మండల నాయకులు మండల నాయకులు దుర్గం రాజేష్ మండల యూత్ నాయకులు చిన్న సమ్మయ్య యూత్ మండల నాయకులు గజ్జల వెంకటేష్ యూత్ మండల నాయకులు దుర్గం సమ్మయ్య గ్రామ కమిటీ నాయకులు బెడిక వెంకటేష్ యూత్ మండల నాయకులు ఆకుదారి కుమార్ యూత్ నాయకులు గ్రామ కమిటీ సభ్యులు దొంగిరి రాజేష్ యూత్ మండల నాయకులు ఓంకార్ రామయ్య గ్రామ కమిటీ సభ్యులు సుందిళ్ల కొండలు మండల సీనియర్ నాయకులు కొండగొర్ల గట్టయ్య గ్రామ కమిటీ నాయకులు ఆకుదారి మల్లయ్య గ్రామ కమిటీ నాయకులు ఆకుదారి ప్రకాష్ మండల నాయకులు దొంగిరి చిన్న మల్లయ్య గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.






# హయత్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నిక

**వెలుతురు, హయత్ నగర్, నవంబర్ 24:**

హయత్ నగర్ (అన్మగల్) నూతన సంక్షేమ సంఘం సభ్యులూ స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని తన కార్యాలయం లో ఆదివారం కలిశారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ జీవన్ రెడ్డి నూతనంగా ఏర్పడిన కమిటి సభ్యులకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్మగల్ హయత్ నగర్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానాన్ని,వారి సహాయ సహకారాలతో మరింతగా అభివృద్ధి చేయడానికి వీలుంటుందని జీవన్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప,నూతనంగా ఏర్పడిన హయత్ నగర్ అన్మగల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెనిగె కుమార్, ఉపాధ్యక్షులు గంగాని లక్ష్మయ్య ,బోడ రవి,ప్రధాన కార్యదర్శి కాటేపాక నర్సింహా,సంక్షేమ సంఘం సభ్యులు జాయ ఈశ్వర్ ,పుడిగిల నర్సింహా , జెనిగె అశోక్ ,గుడ్డేటి అశోక్ ,సూరారం నాగరాజు,దుబ్బాక అశోక్,గంగాని రాము,జెనిగగె గోవర్ధన్ ,బోడ నర్సింహా,మహేష్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభలో అందత్వాన్ని జయించిన ఘనుడు

### అందుల జాతీయ జూనియర్ చెస్ ఛాంపియన్‌లో మొదటి బహుమతి పొందిన వి.ఆకాష్

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రానికి చెందిన నాగరాజు కుమారుడు వి.ఆకాష్ జాతీయ అందుల చెస్ ఛాంపియన్ పోటీల్లో మొదటి బహుమతి పొంది ఇబ్రహీంపట్నం, ఇంకా మన తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఇనుమడింప చేశాడు. ఎఐసిఎఫ్బి నేషనల్ జూనియర్ ఛాంపియన్షిప్ 2024 కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించగా మొదటి బహుమతి పొంది జాతీయస్థాయిలో రికార్డు సృష్టించాడు.తండ్రి వడ్లకొండ నాగరాజు చిన్నపాటి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన కొడుకును అందత్వనికి ఏది అడ్డు కాదని నిరూపించే విధంగా పెంచడం,అన్ని రకాల ఆటపాటల్లో నేర్పించడం జరిగింది.తాను ఈ స్థాయికి రావడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బ్లైండ్ చెస్ కోచ్ సహాయ సహ కారాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెస్ ఛాంపియన్ వి.ఆకాష్ అన్నారు. తనకు ఆర్థికంగా ప్రభుత్వం సహకరిస్తే అను భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చెస్ ఆడి మరిన్ని విజయాలు తేవడానికి ప్రయత్నిస్తానని అన్నాడు.




# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముంబై వాసులు

**శంకర్‌పల్లి వెలుతురు నవంబర్ 24**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం ముంబై వాసులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని



దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ముంబై వాసులు వీణసతీష్ షా దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ముంబై వాసులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు..

### రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం.

### న్యాల్కల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 24:**

మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలో బీజేపీ గెలుపొందిన సందర్భంగా అక్కడ నిర్వహించిన విజయ మహోత్సవ కార్యక్రమానికి వెళ్ళి తిరిగి వస్తున్న జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ కి న్యాల్కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్తా లో న్యాల్కల్ మండల



బీజేపీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మరియు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మహారాష్ట్రలో 5స్థానాలు గెలుపునకు కృషి చేసిన సందర్భంగా న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మాజీ ఎంపీ బి బి పాటిల్ కు పూలమాల శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ విజయం కోసం మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదములు తెలియచేశారు. రాబోవు రోజులలో తెలంగాణలో కూడ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్, ఎస్ అరుణ్ కుమార్, చందు, మల్లప్ప పాటిల్, సిద్ధారెడ్డి, పాండు, పటేల్, సాయి కుమార్, ఓనం రెడ్డి, శరణప్ప తదితరులు ఉన్నారు.

### ఐఎఫ్ఎచ్ హి, మరియు క్లబ్ ఆఈనా ఆధ్వర్యంలో ఐబిఎస్‌లో ఫెమినాఎక్సెల్ 1.0

# సెంటర్ ఫర్ వుమెన్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమం

**శంకర్‌పల్లి, వెలుతురు నవంబర్ 24:**

ఐఎఫ్ఎచ్ హి హైదరాబాదులో సెంటర్ ఫర్ వుమెన్ డెవలప్ మెంట్ క్లబ్ ఆఈనా ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సదస్సు ఆత్మవిశ్వాసం, పారిశ్రామికత, భద్రత, మరియు సాంకేతికత వంటి రంగాలలో మహిళల పాత్రల గురించి చర్చించడానికి మరియు ప్రేరణనిచ్చేందుకు ప్రముఖ వ్యక్తులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం సమాజంలో మహిళా సాధికారతను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమాన్ని నాలుగు ప్రధాన చర్చలుగా విభజించారు, ప్రతీ చర్చ మహిళా సాధికారత, నాయకత్వంపై దృష్టి పెట్టింది. ఈ కార్యక్రమం ఉదయం 9:30కి కొవ్వొత్తి వెలిగించడం ద్వారా కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఆ తరువాత వందే మాతరం పాటను వినిపించి, దేశభక్తిని ప్రతిబింబించారు. అందమైన కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమానికి సాంస్కృతిక రంగును జోడించింది.

ఐఎఫ్ఎచ్ హి వైస్ ఛాన్సలర్ మాట్లాడుతు మహిళలు తల్లి, భార్య, కూతురు మరియు చెల్లిగా తీసుకునే అనేక బాధ్యతలను గుర్తు చేశారు. వారు మహాత్మా గాంధీ జీవితంలో కస్తూర్బ గాంధీ చేసిన సహకారాన్ని ప్రస్తావిస్తూ, పురోగతికి మహిళల మద్దతు ఎంత ముఖ్యమో వివరించారు. “జీవించనివ్వండి మరియు జీవించండి” మరియు “గౌరవంతో శాంతి” అనే సందేశాన్ని అందించారు.

ఐపిఎస్ అధికారి డా.లావణ్య మాట్లాడుతు తక్కువ మధ్య తరగతి నేపథ్యం నుంచి ఉన్నత స్థానాలకు ఎలా చేరుకున్నారో



వివరించి, ఆత్మవిశ్వాసం కలిగించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన మహిళా భద్రత పథకాలైన షీ టీమ్ మరియు టీ సేఫ్ యాప్ గురించి వివరించి, సురక్షితమైన ప్రదేశాల ప్రాముఖ్యతను వివరించారు.

ప్యానెల్ చర్చల్లో భాగంగా మహిళా భద్రత పునర్నిర్వచన గురించి డా. ఎస్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చలో ప్రజా ప్రదేశాలు మరియు కార్యాలయాలు మహిళలకు సురక్షితమైనవిగా ఎలా మార్చాలో చర్చించారు.

### సాంకేతిక రంగంలో మహిళా నాయకత్వం:

నూతన నైపుణ్యాలు, మెంటార్ల సహకారం, మరియు సాంకేతికతలోని మార్గాల్లో ఆత్మవిశ్వాసం గురించి చర్చించారు.

### మహిళా పారిశ్రామికవేత్తల పోషణ:

నిధుల సమీకరణ, కుటుంబ బాధ్యతల సమతుల్యం వంటి సవాళ్లను ఎదుర్కొనడం గురించి చర్చించారు.




### క్యాంపస్ నుండి కార్పొరేట్ వరకు:

విద్యా వ్యవస్థ నుండి కార్పొరేట్ ప్రపంచానికి మార్పును సజావుగా చేసుకోవడంలో నైపుణ్యాలు, శిక్షణ ప్రాముఖ్యతను చర్చించారు. ఈ కార్యక్రమం క్లబ్ ఆఈనా, క్లబ్ ప్రయాస్, న్యూస్‌వైర్, మరియు నజారియా వంటి టీమ్‌ల తోడ్పాటుతో విజయవంతమైంది, ఇది మహిళా సాధికారత మరియు సమాజ పురోగతికి ఉత్సాహవంతమైన కృషిగా నిలిచింది.





### సామాజిక సమరసత ఆధ్వర్యంలో

# సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

**శంకర్‌పల్లి వెలుతురు నవంబర్ 24**

సామాజిక సమరసత ఆధ్వర్యంలో శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డిఎంఆర్ గార్డెన్స్ లో కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 132 కుటుంబాలు, వివిధ గ్రామాల భక్తుల చేత పూజారులు పవన్ పంతులు పూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్ జి మాట్లాడుతూ కులాలకతీతంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబంలో తమ పిల్లలకు భక్తి కథలు చెప్పాలి అని మాతృమూర్తులకు తెలియజేశారు.

టీవీ సీరియల్ చూడడం మానేసి కుటుంబ బలోపేతం కోసం తల్లి తండ్రులు వారితో ప్రేమగా మసలు కోవాలని కోరారు. భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ పిల్లల చేత మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ అని పలికించారు.

కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, ఇతర సభ్యులు సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, శంకర పల్లి సమరసత సభ్యులు కవ్వగూడెం శ్రీను, లక్మా రెడ్డి, నందు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తీగుళ్ళ నర్సింలు, నరసింహ రెడ్డి, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జయరాం రెడ్డి, మహేందర్ రెడ్డి,గోపాల్, అచ్చిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### డిసెంబర్ 11, 12 తేదీలలో జరిగే సిపిఎం

# జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ఎన్నిక

**చేవెళ్ళ వెలుతురు నవంబర్ 24:**

సిపిఎం పార్టీ డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం స్థానిక చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై గత మహాసభ నుంచి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

చేవెళ్ల డివిజన్లో పార్టీ అభివృద్ధి గురించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల గురించి వాటి పరిష్కారం గురించి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. గత మహాసభ నుంచి పార్టీ చేవెళ్ల డివిజన్లో పార్టీ ప్రజా సంఘాలు ఏ రకంగా పనిచేస్తున్నాయి.



పేద ప్రజల సమస్యలపై నిరంతరం జరుగుతున్న పోరాటాలపై

చర్చించడం జరిగింది ముఖ్యంగా ఇల్లు ,ఇళ్ల స్థలాల పోరాటాల పైన కార్మికుల సమస్యల పైన ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. రాబోయే రోజులలో పేద ప్రజల సమస్యలపై నిర్విరామంగా అనేక ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం చేవెళ్ల డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటీ కార్యదర్శిగా అల్లి దేవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 8 మంది సభ్యులను డివిజన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ,ప్రజా సంఘాల డివిజన్ నాయకులు నాయకులు ప్రవీణ్ కుమార్, ప్రభుదాస్, బేగరి అరుణ్ కుమార్, ఎర్రవల్లి శ్రీనివాస్, స్వామి గౌడ్, బేగరి తేజ ,పవన్ కుమార్ , జంగయ్య, జుబేర్ , మహేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### అక్రిడేషన్ కార్డ్‌కి సంబంధించి

# హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి

### కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన టియుడబ్ల్యూజెయు నాయకులు...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 24:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శనివారం వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించడానికి గల ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్న విషయం తెలిసిందే.

అందుకోసం తెలంగాణ హైకోర్టు జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ మండల్ పరిధిలో ఉన్న రిపోర్టర్లకు కూడా ఇవ్వాలి ఉర్దూ రిపోర్టర్లకు కూడా సమాన హక్కు కల్పించాలని ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కరీముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి మరియు అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ చైర్మన్ మరియు సంబంధించిన అధికారులకు ఇప్పుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కూడా హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేస్తూ ఉర్దూ రిపోర్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని



తెలిపారు. ఇందుకు సంబంధించిన అధికారులు కూడా అనుకూలంగా స్పందించి త్వరలో దీనిపై చర్చించి సంబంధించిన అధికారులతో మాట్లాడి హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ అయ్యూబ్, ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, జిల్లా యూనియన్ సభ్యులు మహమ్మద్ గౌసోద్దీన్ నిజామి, ప్రతినిధి ఏతేమాద్ ఉర్దూ దినపత్రిక, వసీమ్ గౌరి, ప్రతినిధి సియాసత్, మహమ్మద్ సలీం ప్రతినిధి సహాఫి దక్కన్, మహమ్మద్ మాజీద్ రాష్ట్ర సహారా, మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ జఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి తగిన గౌరవం కల్పించాలి

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఊరూరి పాదయాత్ర పేటలో ప్రారంభం

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 24:** ఆరు దశాబ్దాల పాటు ఎంతోమంది ఉద్యమకారులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్తాపకులు సామ అంజిరెడ్డి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్లు అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి తగిన గౌరవం కల్పించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరూరా నిర్వహించే పాదయాత్ర ఆదివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమించిన ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వాని కైన గుణపాఠం తప్పదు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు 241కిలో మీటర్లు పాదయాత్రగా ఉరూరా సాగుతూ ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ ఆఖరుగా భద్రచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని ఆ శ్రీరామ చంద్రుడికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించక పోవడంతో పాటు అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్



ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించి వారి ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు వారికి తగిన గౌరవం కల్పిస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి పథకంలో అవకాశం కల్పిస్తామని, ఇండ్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులను గుర్తించి తగిన గౌరవం కల్పించడంతో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సముచితరీతిలో పింఛన్లు అందజేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ 1969 తొలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లు, కొణతం అప్పిరెడ్డి, కోతి మాధవి మధుసూదన్రెడ్డి, ఎస్.కె.యూసుఫ్, కట్టోజు గోపి, మేడెబోయిన గంగయ్య, కొత్తగట్టు యాకయ్య, పాక సోమయ్య, గూడ సాయిగౌడ్, మోర శైలేందర్, ఏర్పుల రాములు, ఎం.డి. రహమాన్ అలి, సామ శ్రీనివాస్ డ్ల, బాణాల శ్రీను, సంకెపల్లి రఘునందన్రెడ్డి, తోట ఉప్పలయ్య, ఏర్పుల వీరనాథ్, ఏర్పుల నర్సయ్య, కుసుమ సిద్ధారెడ్డ, సర్గం మల్లయ్య, గడ్డం యాదగిరి, కన్నెబోయిన రమేష్, ఈరేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం - శాఖాహారమే మానవుల ఆహారం

### శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం

**సంస్థాన్ నారాయణపురం,వెలుతురునవంబర్ 24:** నిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, బుద్ధి సూక్ష్మత, ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం పెరుగుతాయని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ధ్యానులు శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ప్రకృతి




సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని రెండు లక్షల 72 వేల నాడులు శుద్ధి అవుతాయని, పనిచేసే సామర్థ్యం, దీర్ఘాయుష్షు లభిస్తుందని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం మాంసం తినడం వల్ల 159 రోగాలు వస్తాయని గుర్తు చేశారు. జంతు వధ చేయడం మహా పాపమని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని కోరారు. పిరమిడ్ ధ్యాన మందిరంలో ఉచితంగా ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ధ్యానులు తమ ధ్యాన అనుభవాలను వివరించారు.

పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడీ నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జునసాగర్ లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్ రెడ్డి, పున్న పాండు, కూకట్ పల్లి ధ్యానీ లక్ష్మి, పద్మాచారి, బాలరాజు, గోపాల్ ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న బిఆర్ఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం..

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి..

### బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్..

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 24:** ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష



దివాస్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఈనెల 26న నిర్వహించనున్న జిల్లా స్థాయి సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది బిక్షం, బాషా, ముద్ద మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో గౌడ కులస్తుల కార్తీక మాస వన భోజన మహొత్సవం...

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ - 24:** గోదావరిఖనిలో గీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం నెంబర్-1కల్లు డిపో ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్న గోదావరి ఖని గౌడ కుల బాంధవులు. ఉదయం తులసి పూజ చేసి దీపాలు వెలిగించారు, కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రోజున గోదావరిఖనిలో నూతనంగా నిర్మించ బడుతున్న రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో వైభవంగా కార్తీక మాస వనభో జన కార్యక్రమాన్ని నిర్వహించు కున్నారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని గౌడ సంఘం నాయకులు, గీత పారిశ్రామిక సహకార సంఘం గోదావరిఖని గ్రూప్ నెంబర్- 1, సభ్యులు వారి కుటుంబ సభ్యులతో హాజరై ఉదయం నూతనంగా నిర్మిస్తున్న రేణుకాఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని



వేద పండితుల ఆధ్వర్యంలో తులసి పూజ నిర్వహించి గుడిలో జరుగుతున్న పనులను పరిశీలించి ఆనందోత్సాహాల మధ్య అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గోదావరిఖనిలో గౌడ కులస్తులంతా ఒకే తాటిపై ఉంటూ ఎక్కడ లేని విధంగా గోదావరిఖనిలో ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం జరుగుతున్న సందర్భంగా అందరం కలిసి కట్టుగా ఉంటూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాబోయే ఎల్లమ్మ బోనాలను నిర్వహించుకోవడం జరుగుతుందని గోదావరిఖని గౌడ కుల బంధువుల సహకారంతో ఎల్లవ తల్లి గుడి నిర్మాణం పూర్తి చేసుకుని, గౌడ కులస్తులందరూ ఒకే తాటిపై ఉండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అందరికి ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, మెరుగు యాదగిరి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, కోట రవి గౌడ్, మాచిడి రాజు గౌడ్, మంద రమేష్ గౌడ్, వంగ లక్మిపతి గౌడ్, బోల్గం సురేష్ గౌడ్, పొన్నం విజయకుమార్ గౌడ్, మోడెం సురేందర్ గౌడ్, గడ్డం రవి గౌడ్, మంద సుజాత రమేష్ గౌడ్ , బాలసాని పద్మ స్వామి గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, బిందె భూషణం గౌడ్, పైడిపల్లి రామ్మూర్తి గౌడ్, మూల అశోక్ గౌడ్, నెరేళ్ల భీమయ్య, గౌడ సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 18వ మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:** అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రార్థించారు. సంగారెడ్డి జిల్లా



జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ గ్రామం లోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో రామకృష్ణ రెడ్డి స్వామి వారి అధ్వర్యంలో



రవీందర్ రెడ్డి స్వామి 18వ మహా పడి పూజ సందర్భంగా నిర్వహించిన పడి పూజ కార్య క్రమానికి వారు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పుర్షోతం రెడ్డి, రాజ రమేష్, అమిత్ కుమార్, నాగరాజ్, నరేష్ రెడ్డి తదితరులతో కలిసి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. గతంలో జహీరాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారి విజ్ఞప్తి మేరకు రూ.15 లక్షల నిధులను మంజూరు చేసిన మాజీ రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుకి, శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావుకి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు ను స్థానిక ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నీల రాజేశ్వర్, కమిటీ సభ్యులు, గురు స్వాములు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాలుగొన్నారు.



# బోరంచలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మ వారిని దర్శించుకొన్న బి ఆర్ ఎస్ నాయకులు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 24:** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ బోరంచ గ్రామంలో మంజీరా నదిన ఒడ్డున వెలసిన బోరంచే శ్రీ నల్లపోచమ్మ అమ్మ వారిని జహీరాబాద్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ దర్శించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారితో పాటు జహీరాబాద్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు రాజా రమేష్, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి, కరుణ్ రాజ్, దిడిగి మాజీ ఉప సర్పంచ్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, ఈశ్వర్, రవి, సతీష్, సాయి తదితరులు అన్నారు. అనంతరం దిడిగి బిఆర్ఎస్ యువ నాయకులు సుమన్ ముదిరాజ్ తదితరులు మొక్కులో భాగంగా అమ్మ వారి దగ్గర ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

# సన్నరకం వడ్లు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**వెలుతురు న్యూస్ నూతనకల్ నవంబర్ 24:** రైతుల సౌకర్యార్థం నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో సన్న రకం దాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన PACS చైర్మన్ నాగం జయసుధ- సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర తో పాటు ప్రభుత్వం అందించే 500 రు బోనస్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### సంస్థాన్ నారాయణపురంలోని శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో

# కార్తీక దీపోత్సవం నిర్వహణ

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు నవంబర్ 24:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో సాయంత్రం 5 గంటలు నుండి 9 గంటలు వరకు కార్తీక దీపోత్సవం కార్యక్రమము నిర్వహించ బడుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్



ఒక ప్రకటన లో తెలిపారు. మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలోని చివరి సోమవారం రోజున శివలింగానికి భక్తి శ్రద్దాలతో అభిషేకాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గ్రామా ప్రజలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 24:** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 - 1999 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ కలిసి పాత గుర్తులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా





ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి అయిన మేము మిమ్మల్ని పూర్తిస్థాయిలో మర్చిపోయిన సరే మీరు మమ్మల్ని గుర్తించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సాంప్రదాయాలు గతంలో చదువుకున్న విద్యార్థులలో మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు చదువుతున్న విద్యార్థులలో ఇలాంటి సంప్రదాయాలు లేవని పేర్కొన్నారు. అదేవిధంగా 25 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న న్యాయవాది ఓం ప్రకాష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత పదో తరగతిలో చదువుకున్న విద్యార్థులందరూ కలుసుకోవడం చాలా ఆనందాన్ని తలపిస్తుందని పేర్కొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి ఆట పాటలు మరియు డాన్సింగ్లతో పూర్వపు విద్యార్థులందరూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ పార్టీ నిర్వహించే దీక్ష దివస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ గా మాజీ మంత్రి మహమూద్ ఆలీ

**వెలుతురు, రంగారెడ్డిజిల్లా, నవంబర్ 24:**




ఈ నెల26 నుంచి 29వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు 33 జిల్లాలకు బీఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఇంచార్జ్ లను నియమించింది. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లాలో పార్టీ నిర్వహించే దీక్ష దివస్ కార్య క్రమాన్నికి ఇంచార్జ్ గా మాజీ హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ ని పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే హైదరాబాద్ నగరంలో పార్టీ నిర్వహించే దీక్ష దివస్ కార్య క్రమాలకు ఇంచార్జ్ గా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ను నియమించారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర మిగతా జిల్లాలకు పార్టీ కి చెందిన ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు. ఎంఎల్ ఏ లు, ఎమ్మెల్సీలను ఇంచార్జ్లుగా నియమించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు,దీక్షా దివస్‌కు జిల్లాల వారీగా ఇంచార్జిలను నియమించిన బీఆర్ఎస్ పార్టీ అ కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని కేటీఆర్ నాయకులకు పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 24:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన హన్మంత్ పంతులు కుమారుడి వివాహ వేడుకల్లో జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్




లతో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు రావడంతో కుటుంబ సభ్యులు వారిని శాలువా కప్పి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మూర్తుజా, వార్డ్ అధ్యక్షులు నరేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## యాదగిరి గుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్

**వెలుతురు, యాదాద్రి భువనగిరి, నవంబర్ 24:**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారంనాడు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూధన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం చేసుకున్న అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి నరసింహుడి ఆశీర్వాదం పొందిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



చిలుక మధుసూదన్ రెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్‌సిసి దినోత్సవ సంబరాలు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ -24:**

గోదావరిఖని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ సి సి దినోత్సవ వేడుకల్లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మొక్కలు నాటడంతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సాంభశివరావు, కళాశాల ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ బి తిరుపతి, ఐ క్యూ ఏ సి, కోఆర్డినేటర్ సవిత, అధ్యాపకులు సుబ్బారావు, ఆంజనేయులు, అజయ్, కిరణ్మయి, సురేష్, శ్రీదేవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశానికి కావలసిన క్రమశిక్షణ కలిగిన పౌరులను ఎన్‌సిసి తయారు చేస్తుందని కొనియాడారు.

విద్యార్థులు ఎన్ సి సి శిక్షణను ఉపయోగించుకొని భావి ఆర్మీ అధికారులుగా తయారు కావాలని ఆకాంక్షించారు.

## వైద్య వృత్తి గొప్పది: చుక్క గిరి

**వెలుతురు, వనస్థలి పురం. నవంబర్ 24:**

వైద్య వృత్తి ని దైవం గా భావించి నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ వైద్యుడి గా సేవలందించన డాక్టర్ రామ కృష్ణా రావు కు చుక్క గిరి ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం చేశారు.జీవితానికి పదవీ విరమణ లేదని ఇంకా షాద్ నగర్ ప్రజలకు సేవలందిస్తున్న కోటి ఈ ఎన్ టి ఆసుపత్రిమాజీ సూపరింటెండెంట్ డా.



రామకృష్ణ రావు సేవలను చుక్క గిరి కొనియాడారు. తన వైద్య సేవలను ప్రజలకు అందించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ కృష్ణా రావు ను గిరి తన మిత్రులతో కలసి సన్మానించారు.

# చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు...



**తెలంగాణాలో సైతం వ్యూహాత్మకంగా అడుగులు..**

**దేశంలో కాంగ్రెస్ కథ కంచికి చేరింది..**

**ఉచితాలు, అబద్దాలను నమ్మని ప్రజలు..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి..**

**పెద్దపల్లి, వెలుతురు, నవంబర్ 24:**

కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్-యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని, కానీ, అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు.

**మిత్రపక్షాలను ముంచిన కాంగ్రెస్..**

కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు. కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ కురువృద్దుడు ఎన్సిపి నేత శరద్ పవార్, ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు.

**తెలంగాణాలో వ్యూహాత్మకంగా..**

రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని స్పష్టం చేసిన సురేష్ రెడ్డి, తెలంగాణాలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్దిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలను మరిచి, నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్,దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షదారులకు అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్ మండలం వెలుతురు నవంబర్ 24:**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం ఆవరణంలో అయ్యప్ప దీక్ష మలధారణ స్వాముల నిత్య అన్నదానం కార్యక్రమం లో భాగంగా ఆదివారం రోజు అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం నిర్వహించారు.

అన్నప్రసాద దాతలు ఎర్వ సురేష్ రమ్య శ్రీ దంపతులు , కుమారులు,కూతురు భార్గవ్ రాం ,ధన దీపేష్ ,సుజని కుటుంబ సభ్యులను అయ్యప్ప దీక్ష స్వాములు వారి కుటుంబానికి అష్ట అయిశ్వార్యలు ఆయిరు ఆరోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామి మనసారా కోరుకుంటున్నాం . హిందూవుల



అద్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి పౌరుడు పాల్గొనాలి భక్తి భావాన్ని పెంచుకోవాలి అని తెలిపాయు.

ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునూరి నర్సింహ్మ గౌడ్ , సన్నిధానం గురుస్వాములు చెవగొని మహేష్ గౌడ్, ఐతగొని శ్రీను గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్ , పోల్దాస్ రాజు, కళ్లెం నాగరాజు గౌడ్, మారగొని గణేష్ గౌడ్ , మేకల అనిల్, పబ్బు శ్రీకాంత్ గౌడ్ సన్నిధానం స్వాములు ఉప్పునూతల నర్సింహ, మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్, చప్పిడి శేకర్ రెడ్డి, శివ ,గంట నరేందర్ సాగర్ , చెవగోని శ్రవణ్, శ్రీకాంత్, గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీల్లో భారీగా పట్టుబడిన నల్ల బెల్లం పట్టిక సారాయి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 24**

నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వ ర్యంలో ఈరోజు తెల్లవారుజామున సూర్యా పేటలోని చివ్వెంల మండలం లక్ష్మీనాయక్ తండా శివారులో సూర్యాపేట ఎక్సైజ్ పోలీసులు, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్గొండ బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించి నారు. ఈ తనిఖీలలో భాగంగా

i) (2750) కిలోల నల్లబెల్లం

ii) (40) కిలోల పటిక



iii) (10) లీటర్ల నాటు సారాయి

iv) TS 10UA 1467 నెంబర్ గల డీసీఎం వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. అట్టి డీసీఎం లో ఉన్న నాగయ్య అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసినారు.

ఏ2, ఏ3, ఏ4 లైన లునావత్ వెంకన్న, ఉపేందర్, వెంకటేశ్వర్లు పరారీలో ఉన్నట్లుగా సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాకేష్, ఎక్సైజ్ ఎస్సైలు సురేందర్ బెనర్జీ, గోపాల్ రావు, శోభారాణి మరియు హెడ్ కానిస్టేబుల్ లు అఫ్సర్, ఆయుబ్, గఫూర్, కానిస్టేబుల్ క్రాంతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : అర్శనపల్లి సూర్యరావు

**కూకట్‌పల్లి నవంబర్ 24 వెలుతురు:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకుండా విజయోత్సవాలకు సిద్ధం కావడం హాస్యాస్పదంగా ఉందని మేడ్చల్ జిల్లా యాత్ర ప్రాముఖ్ అర్శనపల్లి సూర్యరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోని వారి వైఫల్యాలను నిరసిస్తూ డిసెంబర్ 1'వ తేదీ నుంచి 5'వ తేదీ వరకు చేపట్టబోయే పాదయాత్ర పై కూకట్ పల్లీ నియోజకవర్గ యాత్ర ప్రాముఖ్ వడ్డేపల్లి రాజేశ్వరరావు (బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లీ బిజెపి కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా యాత్ర ప్రాముఖ్ అర్శనపల్లి సూర్యరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు హాజరయ్యా. ఈ సందర్భంగా సూర్యరావు మాట్లాడుతూ రోజురోజుకు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని, దానికి ఉదాహరణ మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలేనని అన్నారు. (ఏకైతో సేఫ్ హై) ప్రధాని ఇచ్చిన నినాదాన్ని మహారాష్ట్ర ప్రజలు గౌరవించినట్టుగా మనందరం కూడ దాని పాటించవలసిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా తన వైఖరిని మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కచ్చితంగా



రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని సూర్యరావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, కూకట్ పల్లి నియోజక వర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మరక్షణతో పాటు శారీరక ధారుఢ్యం, ఆరోగ్య పరిరక్షణకు దోహదంగా ఉంటుంది

**- గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ వెల్లడి**

**గోదావరిఖని,వెలుతురు: నవంబర్ 24:**

కరాటేఆత్మరక్షణతో పాటుశారీరక దారుఢ్యం,ఆరోగ్య పరిరక్షణకు దోహదంగాఉంటుందని గోదావరిఖనిఏసీపీ మడతరమేష్ తెలిపారు. ఎన్ టి పి సి, టివి గార్డెన్ లోఎస్ జి ఎఫ్, ఆధ్వర్యంలో ఆదివారం68వస్కూల్ ,గేమ్స్ ఫెడరేషన్రాష్ట్ర స్థాయికరాటేసెలెక్షన్స్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఏసీపీ హాజరైకరాటే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరకంగాధృడంగా ఉంటె మానసికంగా కూడాఉత్సహంగా ఉంటారని,కరాటే ద్వారాఅది సాధ్యమవుతుందని తెలిపారు.ఆటలలో ఎప్పుడు గెలుపు. ఓటములపై ఆలోచించకుండా ఆటల్లో మెళుకువలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజుల్లో చిన్న విషయాలకుకూడా పిల్లలుఆత్మహత్య లకుపాల్పడుతున్నారని, అందుకే మానసికంగా దృడంగా ఉన్నప్పుడే అలాంటిఆలోచనలకు దూరంగా ఉండగలుగుతామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి,యువత



ఎదోఒకఆటలో రాణించాలనికోరారు. అనంతరంకరాటే పోటీల్లోవిజయం సాధించినవారికీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్, స్టేట్ అడ్వైజర్ సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాస్,దిసో సురేష్,బేటా అధ్యక్షులుసురేందర్ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శోభారాణి,జె ఎస్ కె, తగరపు శంకర్,జిల్లా సెక్రటరీకరాటే శ్రీనివాస్,సురేష్ , శంకర్,రాము పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com